తెలుగు దినపత్రిక
# సిద్దిపేట పవర్
ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్దిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను
ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి
ఫోన్: 9866338848
www.siddipetpower.com

గురువారం 20-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 60 వెల : 06 రూ

## రూ. 3 లక్షల కోట్లతో
# తెలంగాణ బడ్జెట్

- శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- సభలో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం
- రాష్ట్ర సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని వ్యాఖ్య



తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు.

# ప్రగతి రథానికి పంక్చర్ వేశారు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి పేకమేడలా కూల్చేస్తుందని విమర్శించారు. ఈ బడ్జెట్ ద్వారా పదేళ్ల ప్రగతి చక్రానికి పంక్చర్ చేశారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, ఈ బడ్జెట్ పేదల కష్టాలను తీర్చే విధంగా లేదని ఆయన అన్నారు. ఢిల్లీకి మూటలు పంపించడానికి ఉపయోగపడేలా బడ్జెట్ ఉందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలను బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ జరిగిందో లేదో కాంగ్రెస్ నాయకులకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీకి సంబంధించి అంకెలు ఎందుకు మారాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు

# భూమిపై అడుగుపెట్టిన సునీతా విలియమ్స్



9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ భూమి మీద అడుగుపెట్టారు. సునీత, బుచ్‌విల్మోర్లతో పాటు మరికొందరు ఆస్ట్రోనాట్స్‌‌తో 'క్రూ డ్రాగన్ వ్యోమనౌక' సురక్షితంగా ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో దిగింది.దీంతో ప్రపంచమంతా ఊపిరి పీల్చుకుంది. గతేడాది జూన్లో వీరు వెళ్లిన స్టార్ లైనర్ స్పేస్క్రిప్ సమస్యలు తలెత్తడంతో అక్కడే ఆగిపోయారు.దీంతో తిరిగి రావడానికి 9నెలల పాటు అంతరిక్షంలో వేచి చూడాల్సి వచ్చింది.

## తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్
# గ్లోబల్ సెంటర్.. !



అమెరికా మల్టీ నేషనల్ సంస్థ మెక్‌డొనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును 2,000 మంది ఉద్యోగులతో ప్రారంభించనుంది.కాగా, హైదరాబాద్‌లో గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మెక్‌డొనాల్డ్స్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ ని తమ రాష్ట్రంలో స్థాపించడానికి పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో, మెక్‌డొనాల్డ్స్ తన పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవడం పట్ల తాను గర్వపడుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం అసెంబ్లీ ఛాంబర్‌లో మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ మరియు సీఈఓ క్రిస్ కెంప్కెజెన్స్కి, కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గ్లోబల్ సెంటర్ స్థాపనకు ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, మెక్‌డొనాల్డ్స్ తన ప్రపంచ కార్యాలయాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధుల బృందంలో సీఈవో తో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా చర్చల్లో ఉన్నారు.

# ఎదురుచూపుల తీయదనం

బండ మనసు గల కొండైనా
ఎదురుచూస్తుంది తరువుల కోసం, జీవుల కోసం
బండరాళ్ల మధ్య సందులో
మొలిపిస్తుంది రావి చెట్టును
పచ్చని వనంలా మారిన కొండకు
ఫలిస్తుంది ఎదురుచూపుల తీయదనం
తృప్తి పడ్తుంది లక్షలాది జీవరాశుల ఇంటిగా మారి

ప్రేమ పంట కూతకొచ్చిన చోట
ప్రేయసి ప్రియుల మధ్య కళ్ళు కాయలు కాయవు
ఆత్మీయుల చూపులకు కరిగిపోతాయి బంధుత్వాలు
రక్త సంబంధాలు విడదీయరాని చిక్కనిముడులు
స్నేహాల ఆలింగనాలు నోరూరించే సువాసనలు
కొన్ని ఎదురుచూపులు తీయదనానికి
సరిపోవు పోలికలు, ఉపమానాలు

మానవత్వం, కారుణ్య ప్రేమలు
ఒకటి రెండు పిలుపుల వానలకే
విస్తరించే గరిక వనాలు
ఎదురుచూపుల తీయదనం
సప్పరించే తేనె అందరికీ పండగే

ఉదయాస్తమయాలలో
అద్భుత సౌందర్య రాశి ఆకాశం
అనుభూతి పొందు, ఆనందించు, ఆస్వాదించు
సొంతం చేసుకోవాలన్న ఎదురుచూపులు
ఎన్నటికీ అందని తీయదనాలు



కొమురవెల్లి అంజయ్య
సీనియర్ జర్నలిస్ట్ సిద్దిపేట

# కాంగ్రెస్ ది ప్రజా పాలన బడ్జెట్

- అన్ని రంగాల వారికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం
- అంకెల్లో కాదు చేతల్లో చేసి చూపెడతాం
- రైతులకు గ్రామాల అభివృద్ధికి విద్య రంగానికి అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ఉంది
- మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



సిద్ధిపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్ ప్రజా పాలన బడ్జెట్ గా ఉందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాదులోని అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు విద్యకు గ్రామాల అభివృద్ధికి శ్రీ శిశు సంక్షేమం అన్ని వర్గాల వారికి పెద్దపీట వేశారు అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా అంకెల్లో గారడి చేయడమే తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తుందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగా బడ్జెట్ ప్రవేశపెట్టినట్లే పెట్టి రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చబోమని అన్నారు. కెసిఆర్ చేసిన అప్పులను చెల్లిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలందరూ రుణపడి ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని ఆయనకు ప్రజలు ఆశీర్వాదం అందజేయాలని అన్నారు. మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే రాష్ట్రంలోనే అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరుగుతుంది అని అన్నారు.

# 23న సిద్దిపేట లో జాబ్ మేళా..

- నియోజకవర్గ నిరుద్యోగ యువతి లు సద్వినియోగం చేసుకోగలరు..
- ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళల కోసం జాబ్ మేళా..
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




సిద్ధిపేట పవర్: సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి (మహిళ)ల కోసం ఈ నెల 23వ తేదీ ఆదివారం రోజున సిద్దిపేట విపంచి కళా నిలయం లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గం లోని మహిళల కోసం హైదరాబాద్ లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ 'క్యూస్ విన్నింగ్ టుగేథర్' వారి సౌజన్యం తో సిద్దిపేట లో నిర్వస్తున్నట్లు చెప్పారు.. 18 సం. వయస్సు పై బడిన మహిళలు, అర్హత 10%ష్ట్ర% ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు.. ఈ జాబ్ మేళా లో సెలక్షన్ అయిన మహిళలకు 15 రోజల పాటు ట్రైనింగ్ ఇచ్చి జాబ్ లో తీసుకుంటారని చెప్పారు.. కావున సిద్దిపేట నియోజకవర్గ పరిసరా ప్రాంతం లోని నిరుద్యోగ యువతి ( మహిళలు ) లు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.. సంప్రదించాల్సిన వివరాలు :9441799884/9848999990/౦91 99898 08022..

# జిల్లా రాజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

- BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి



సిద్ధిపేట పవర్: కొమరవెల్లి మండలంలోని గురువాన్నపేట గ్రామానికి చెందిన జిల్లా రాజయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న BRR చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం 5000/- రూ అందించి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ BRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమంలో కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగే గురువయ్య గౌడ్ మకిలి కనకయ్య, బుడిగే రమేష్ గౌడ్ మకిలి నవీన్ బుడిగే రమేష్ కిషన్ ఉప్పరి సతీష్ మధ్యబోయిన సాయికుమార్ బచ్చల చంద్రం గజ్జ వెంకటేష్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు సంజీవిని లాంటిది ముఖ్యమంత్రి సహాయ నిధి


- సీఎంఆర్ చెక్కు లను పంపిణీ చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ



సిద్ధిపేట పవర్: కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండావెల్లి గ్రామానికి చెందిన ఇద్దరి కి గద్దల బాబు తండ్రి రామయ్య . 60,000 %జవీ=ఫీ% చెక్కును మరియు రాజశేఖర్ S/O నాగయ్య కు 35000 రూపాయల సీఎంర్ఫ్ చెక్కులను అందజేసిన ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లాడు తూ అనారోగ్యం తో భాధపడుతున్న భాదితులకు సకాలంలో ఇంచార్జి మంత్రి వర్యులు గౌ శ్రీమతి శ్రీ కొండాసురేఖ సహకారం తో సీఎంఆర్ ఫ్ చెక్కులు మంజూరు చేసి వారి కుటుంబాలకు కు సకాలంలో చెక్కులు అందించి వారి కటుంబాలకు భరోసా కల్పించి వారి కుటుంబాలని ఆదుకొంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కొసం పని చేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,సిద్దిపేట రూరల్ మండల నాయకులు కిసాన్ సెల్ నాయకులు మహిపాల్ రెడ్డి,పోలీస్ జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు,,

# రైతు సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- రైతులపై బి ఆర్ ఎస్ నాయకుల మొసలి కన్నీరు
- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి...




సిద్ధిపేట పవర్ దినపత్రిక: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే బిసి కులగణన చేపట్టి అసెంబ్లీ ఆమోదం తెలపడం ద్వారా బీసీలకు ఎంతో మేలు జరుగుతుందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన బీసీ సబ్ ప్లాన్, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు తీరుపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీగా అమలులో భాగంగా చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న ప్రజా సంక్షేమ అమలు ప్రక్రియను చూసి తట్టుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు రైతు సంక్షేమాన్ని మరిచిన బి ఆర్ ఎస్ ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కు సఖ్యత లేక నిధులు పూర్తిగా నిలిపివేశారన్నారు. ఇప్పుడు ఆ రెండు పార్టీలకు కాంగ్రెస్ను ప్రశ్నించే హక్కు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ప్రదీపురెడ్డి కె రాజిరెడ్డి చంద్రశేఖర్ సురేందరరెడ్డి పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలి



సిద్ధిపేట పవర్: వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. బుధవారం చేర్యాల పట్టణంలోని సర్కార్ దావఖాన తో పాటు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దావఖానకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు



లేకుండా సేవలను అందించాలన్నారు. అదేవిధంగా సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలకు వెళ్లిన అదన కలెక్టర్ గదిలోకి వెళ్లి విద్యాబోధన ఏ విధంగా ఉందో విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం గురించి ఆరా తీయడంతో పాటు పలు సూచనలు చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ పిల్లలకు అందించే పౌష్టికాహారం గురించి ఆరా తీయడంతో పాటు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్, తాసిల్దార్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

# దళితులపై నిజంగా కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి ఉందా




సిద్ధిపేట పవర్: దళితులపై కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉందా అని టీఎస్ 24 ఛానల్ సీఈఓ ఆకుల శ్రీనివాసరెడ్డి అన్నాడు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆయన మాట్లాడుతూ దళితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన విధంగా దళిత బంధు ఇవ్వాలన్నాడు. ఒక మంత్రి హోదాలో ఉండి దామోదర రాజనర్సింహ బలహీన వర్గాల చెందిన నాపై ఒక దళిత బిడ్డతో కేతు నమోదు చేయించడం దుర్మార్గమన్నారు. బీసీ అయిన నాపై కాంగ్రెస్ నాయకులు అధికార దుర్వినియంతో అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా, బ్లాక్ మెయిల్ చేయడానికి వాడుకుంటున్నారు తప్ప వారికి చేసింది ఏమీ లేదని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగడతానన్నారు.